**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం


MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల  మంగళవారం 30 జూలై 2024  పేజీలు : 4 వెల : 2.00


# హైదరాబాద్ నగరంలో బోనాల జాతర సందడి



హైదరాబాద్? నగరంలో బోనాల జాతర సందడి నెలకొన్నది. ఆషాఢమాసం చివరి ఆదివారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవార్లకు బోనం తీశారు. భక్తుల రద్దీతో ఓల్డ్? సిటీలోని లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారితో పాటు భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయాలు కిక్కిరిసిపోయాయి. మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని, కుటుంబ సభ్యులతో ఆలయాలకు తరలివచ్చారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. భట్టి సతీమణి మల్లు నందిని బంగారు బోనం ఎత్తుకున్నారు. భట్టి మాట్లాడారు. తెలంగాణ సుభిక్షంగా ఉండేలా దీవించాలని ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించామని తెలిపారు. హైదరాబాద్?లో పటిష్టమైన శాంతిభద్రతలు నెలకొల్పడానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. హైదరాబాద్?ను సేఫ్టీ నగరంగా మారుస్తున్నామని తెలిపారు. బోనాల పండుగ విజయవంతం కోసం ప్రభుత్వం తరఫున సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరం బోనాల ఉత్సవాల కోసం రూ.20 కోట్లు విడుదల చేశామని, హైదరాబాద్ నగర అభివృద్ధికి పటిష్టమైన పునాదులు వేసేందుకు ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో రూ.10 వేల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించేలా ఆశీస్సులు కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. బోనాలు.. హైదరాబాద్ కల్చర్?కు నిదర్శనం: మంత్రి పొన్నం... హైదరాబాద్?సంస్కృతికి బోనాలు నిదర్శనమని మంత్రి పొన్నం ప్రభాకర్? అన్నారు. లాల్? దర్వాజా సింహవాహిని అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని, అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరి మీద ఉండాలని తాను కోరుకున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటిసారి జరుగుతున్న బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం తరఫున పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. డిప్యూటీ సీఎం భట్టి స్వయంగా బోనాల ఉత్సవాలకు నిధులు ఇచ్చారని, సీఎంతోపాటు మంత్రులు అందరూ సహకరించారని తెలిపారు. అలాగే, బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించిన హైదారాబాద్ జంట నగరాల ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు.ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలి: మంత్రి కొండా సురేఖ...హైదరాబాద్ నగరంలోని చిలకలగూడ కట్టమైసమ్మ, లాలాగూడ పోచమ్మ, లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయాల్లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ బోనాలు సమర్పించారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకొని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ప్రజా ప్రభుత్వంగా బోనాల ఉత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉన్నదని తెలిపారు. చిలకలగూడ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. నెల రోజులుగా బోనాల జాతర ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేశారని తెలిపారు. ప్రజలు ఆకాంక్షించిన తెలంగాణ సాకారం దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం ముందుకు సాగేలా శక్తియుక్తులను ప్రసాదించాలని ప్రార్థించినట్లు తెలిపారు.

# స్వర్ణగిరీశునికి తిరువీధి ఉత్సవ సేవ



**యాదాద్రి భువనగిరి, జులై (మన వార్త )** యాదాద్రి తిరుమల స్వర్ణగిరి పుణ్యక్షేత్రంలో సోమవారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా ఉదయం 5.00గంటలకు సుప్రభాత సేవ , గో పృష్ట దర్శనం , 6.00 గంటలకు స్వామివారికి సువర్ణ బిందె తీర్థాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్రనామార్చన సేవ , సుదర్శన నరసింహ హోవనం గావించారు. స్వామివారి నిత్య కళ్యాణం పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ మహోత్సవాన్ని వేదాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 5.30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణగిరిశునికి తిరువీధి ఉత్సవ సేవ మరియు సహస్ర దీపాలంకరణ నాదనీరాజన ఉత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

# శతాబ్దాల సంస్కృతికి తెలంగాణ పెట్టింది పేరు




వారసత్వ కట్టడాలకు, శతాబ్దాల సంస్కృతికి తెలంగాణ పెట్టింది పేరని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన గోల్కొండ కోట సమీపంలోని కుతుబ్‌షాహి సమాధుల ప్రాంగణంలో పునరుద్ధరణ ప్రాజెక్టు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇతర అధికారులతో కలసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ.. శాతవాహనులు, కాకతీయులు, కుతుబ్‌షాహీలు పాలించిన ఈ ప్రాంతం మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందని అన్నారు.రామప్ప దేవాలయానికి యునెస్కో గుర్తింపు రావడం సంతోషకరమన్నారు. మరిన్ని చారిత్రక కట్టడాలను పునరుద్ధరించి యునెస్కో గుర్తింపు వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఆఘాఖాన్ ట్రస్ట్ ఫర్ కల్చర్ సంస్థ 106 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రాంగణాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిందని తెలిపారు. ముందు ముందుకూడా చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనుల్లో ఆఘాఖాన్ ట్రస్టు ఫర్ కల్చర్ సంస్థ సేవలను ఉపయోగించుకుంటామని వెల్లడించారు. తెలంగాణలో పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామని దీని ఫలితంగా రాష్ట్రానికి పర్యాటకుల సంఖ్య పెరిగిందని చెప్పారు.మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యాటక రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. అనంతరం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ తాను విద్యార్థిగా ఉన్న సమయంలో కుతుబ్‌షాహీ సమాధుల వద్దకు స్కూల్ నుంచి విజ్ఞాన, విహార యాత్రకు వచ్చేవారమని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ రహీమ్ ఆఘాఖాన్, కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్, రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్యకార్యదర్శి వాణిప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడు బీఆర్ఎస్‌కు

# ప్రతిపక్ష హోదా ఎందుకు



కేసీఆర్ అసెంబ్లీకి రానప్పుడు బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఫైర్ అయ్యారు. సోమవారం అసెంబ్లీలో వివిధ శాఖల పద్దులపై చేపట్టిన చర్చలో భాగంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర వ్యాప్తంగా అరకొర ఉచిత కరెంట్ ఇచ్చి బీఆర్ఎస్ గతంలో గొప్పలు చెప్పిందని ఆరోపించారు. విద్యుత్ శాఖపై గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యం వహించిందని అన్నారు. ఒకవేళ అన్ని సక్రమంగా చేస్తే.. విద్యుత్ సంస్థలు నష్టాల్లోకి ఎందుకు వెళ్లాయని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు హాజరుకావడం లేదో చెప్పాలని ప్రశ్నించారు. ఒకవేళ ఆయన సభకు రాకపోతే బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు ఇవ్వాలని మండి పడ్డారు. రైతులకు ఆనాడు.. ఈనాడు ఉచితంగా కరెంట్ ఇచ్చింది ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పదేళ్ల అధికారంలో ఉన్న ప్రతిపక్ష నాయకులు నేడు ప్రెస్‌మీట్లు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నష్టాల్లో కూరుకుపోయిన డిస్కంలను లాభాల్లో బాటలో తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నా.. మళ్లీ మాపైనే నిందలు వేయడం సరికాదని బీఆర్ఎస్ నాయకులకు హితవు పలికారు. బీఆర్ఎస్ చేసిన తప్పులు ఒప్పుకోవాలని.. ఒక వేళ ప్రభుత్వానికి కరెంట్ కొనుగోళ్ల విషయంలో సలహాలు సూచనలు ఇస్తే తీసుకుంటామని అన్నారు.

## కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి 309 కోట్లు: సీఎం రేవంత్ రెడ్డి



**– కల్వకుర్తిలో స్వర్గీయ జైపాల్ రెడ్డి ఐదవ వర్ధంతి సంస్మరణసభ.**

**హైదరాబాద్ ఇన్చార్జి భాస్కర్ చారి, జులై 29, (మనవార్త)**

రకరకాల ఆటంకాల నడుమ రాజనీతిజ్ఞుడు స్వర్గీయ శ్రీ సూదిని జైపాల్ రెడ్డి సూచనతోనే లోక్‌సభలో విభజన బిల్లు ఆమోదం పొంది తెలంగాణ కల సాకారమైందని, రాష్ట్ర ఏర్పాటులో ఆ మహనీయుడు కీలక పాత్ర పోషించారని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పెద్దాయన సూచన మేరకే ఆనాడు లోక్‌సభ తలుపులు మూసి, లైవ్ కట్ చేసి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని తెలిపారు. జైపాల్ రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో జరిగిన సంస్మరణ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. నల్లమలలోని పల్లె నుంచి దేశ రాజధాని ఢిల్లీ దాకా ఎదిగిన సూదిని జైపాల్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకున్నా చివరి శ్వాస వరకు ప్రజాసేవకు అంకితమయ్యారని, పదవులకే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడని సీఎం కీర్తించారు. జైపాల్ నల్లమల ప్రాంతం నుంచే తానూ ఎదిగివచ్చానని, ముఖ్యమంత్రిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పుట్టిన గడ్డ రుణం తీర్చుకుంటానని చెప్పారు. రాష్ట్రంలో ప్రతిఒక్కరికి ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజాప్రభుత్వం పనిచేస్తోందని, ఇబ్బందులను అధిగమించి రైతులకు రుణ మాఫీ చేస్తున్నామన్నారు. మంచి పనులు చేస్తోన్న తమనే రాబోయే పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రజలు ఆదరిస్తారని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ. 309 కోట్లు కేటాయిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.

## రాజన్నను దర్శించుకొన్న రాజన్న జిల్లా టీఎన్జీవో నాయకులు..



**వేములవాడ, జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

రాజన్న జిల్లా టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు చేసినారు. ఆలయ ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షుడు సీరిగిరి శ్రీరాములు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. వీరి వెంట జిల్లా కోశాధికారి రియాజ్ , కార్యవర్గ సభ్యులు ఎడ్ల శివ ,చెక్కిళ్ళ అశోక్ ఉన్నారు.

## సిపిఎం సానుభూతిపరుడు వీర్ల బజార్ భౌతిక కాయానికి నివాళులర్పించిరు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (మన వార్త ప్రతి నిధి)**

సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామం సిపిఎం పార్టీ సానుభూతిపరులు వీర్ల బజార్ వయసు 75సం" అనారోగ్యంతో చనిపోయినారు. వారి భౌతికకాయానికి సిపిఎం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య గ పూల దండ వేసి నివాళులర్పించారు. అయిన మాట్లాడుతూ వీర్ల బజార్ మరణం గొల్లగూడెం ప్రాంతానికి సిపిఎం పార్టీ కి తీరనిలోటని ఆయన అన్నారు సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్. గండమాల భాస్కర్. నల్లగొవు పుల్లయ్య. వీర్ల సత్యం. కొపెల్లి అయిలయ్య. వీర్ల మల్లేష్. వీర్ల ముత్తయ్య. నాగరాజు. రాజు. రవి. ముత్తయ్య. తదితరులు పాల్గొని నివాళులర్పించారు

## చైర్మన్ పదవి ముగిసిన కాలం సందర్భంగా క్లబ్ లో వీడ్కోలు హాజరైన సొసైటీ అధ్యక్షుడు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 మన వార్త ప్రతినిధి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కాలం ముగిసిన సందర్భంగా ఈరోజు కొత్తగూడెం క్లబ్లో జరిగినటువంటి వీడ్కోలు సభకు హాజరై జిల్లా పరిషత్ అధ్యక్షుడు కంచర్ల చంద్రశేఖర రావు దంపతులను ఘనంగా సన్మానించి వారి దంపతులకు బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలియజేసిన కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ బత్తుల కేశవ రావు భాగం మోహన్ రావు కోమారి రవీందర్ వీరభద్రం మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని వారిని ఘనంగా సత్కరించడం జరిగిందిలి

## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ జులై 29(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ సోమవారం 29 వ రోజుకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజూ ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుంది అని ఈ రోజు సింగర్ శర్వాణి పుట్టిన రోజు సందర్భంగా అల్పాహారం తో పాటు బ్రెడ్, అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,లయన్ రాం ఫనిదర్ రావు,లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ పరమేశ్వర చారి,లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ సామ శ్రీధర్,ప్రముఖ రచయిత విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మారుతి సాగర్ జన్మదిన వేడుకలు..



**వేములవాడ, జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ పాత్రికేయులు, తెలంగాణ ఉద్యమకారుడు మారుతి సాగర్ జన్మదిన వేడుకలను వేములవాడ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య,సభ్యుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మారుతి సాగర్ మరిన్ని జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని, ఆయురారోగ్యాలతో వీరాజిల్లుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధన కోసం పోరాటం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కార్యవర్గం, సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్లపై దృష్టి పెట్టండి బిజెపి డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 ( మనవార్త ప్రతినిధి )**

ఎమ్మెల్యే గారు గ్రామాల్లో ఉన్న సమస్యపై దృష్టి పెట్టండి బీజేపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గ చంద్రుగొండ మండలం పోకలగూడెం పంచాయితీ.... పోకలగూడెం గ్రామంలో ప్రధాన సెంటర్ రైస్ మిల్లు సమీపంలో వర్షపు నీళ్లు ఆగి రైతుల రాకపోకలకు మరియు ఇతర రవాణకు చాల ఇబ్బందికరంగా మారింది...దీనిని పట్టించుకొనే అధికారులే లేరు.. ఎన్ని సార్లు పత్రికల ద్వారా తెలియజేసినా అధికారు లు తమకు సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారే తప్ప ..పట్టించుకో కోక పోవడం అనేది బాధకరం...(ఇదే కాదు రేషన్ షాప్ వద్ద బాల్య తండా స్కూల్ కు వెళ్లే దారి విషయంలో కూడా ఇదే పరిస్థితి) పరిసర ప్రాంత కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇవేమి పట్టనట్టు ఎమ్మెల్యేల చుట్టూ మంత్రుల చుట్టూ తిరుగుతూ ప్రదర్శనలు చేస్తుంటే గ్రామ సమస్య ల కొరకే నేమో అని ప్రజలు భ్రమలో ఉన్నారు కానీ వారు తిరుగుతున్నది మండలం లో పెత్తనము కొరకు అని తెలిసి ప్రజల కంగు తినడం లో ఆశ్చర్యం లేదు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండల పర్యటనలకు ఎన్నోసార్లు పర్యటిస్తున్నా మన సమస్యలు తీరుతాయని మండల ప్రజలు భావిస్తుంటే కాంగ్రెస్ నాయకులు గ్రామ సమస్యలను ఎమ్మెల్యేవద్దకు తీసుకెల్లి పరిష్కరించడం లో విఫలమయ్యారు అని బిజెపి పార్టీ చంద్రుగొండ మండల నాయకులు గుగులోత్ శ్రీనివాస్ నాయక్ గడ్డం శ్రీను పేర్కొన్నారు. ఎమ్మెల్యే గత ప్రభుత్వం లో వచ్చిన చెక్ లను పంపిని చేయటంలోనే 8 నేలలు పూర్తి చేసారని గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నామ

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఫోన్లు రికవరీతో రాష్ట్రంలో మొదటి స్థానం..



**వేములవాడ, జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

20-ఏప్రిల్-2023 నుండి జూలై 29 సోమవారం వరకు జిల్లాలో 1200 సెల్ ఫోన్లు సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా గుర్తించి 1019 ఫోన్లు సంబంధిత బాధితులకు అప్పగించడం జరిగింది,సెల్ ఫోన్ పోయిందా సి. ఈ. ఐ. ఆర్ పోర్టల్ లో నమోదు చేయండి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్,సోమవారం రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో గత కొన్ని రోజుల నుండి పడిపోయిన, దొంగలించబడిన 78 ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అప్పగించడం జరిగింది. సెల్ఫోన్ పోయిందా, అయితే టెన్షన్ పడవద్దని.. వెంటనే సీఈఐఆర్ లాగిన్ అయి వివరాలు నమోదు చేసుకుంటే తొందర్లోనే ఫోన్ ఎక్కడుందో కనిపెట్టొచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఈ సోమవారం వరకు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా 1200 ఫోన్లు గుర్తించి 1019(సుమారుగా వీటి విలువ కోటి రూపాయలు) ఫోన్లు సబంధిత బాధితులకు అందించి 84% తో రాష్టం లో మొదటి స్థానంలో జిల్లా నిలిచిందన్నారు. రాష్ట్రములో కమిషనరేట్స్ కాకుండా మిగితా మిగిలిన జిల్లాలతో పోల్చుకుంటే మన జిల్లాలో 1000 పైగా ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో పాల్గొన్నా..



**-ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు,**

**వేములవాడ, జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ అర్బన్ మండలం ఆర్ ఆర్ కాలనీ చీర్లవంచ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమావేశంలో పాల్గొన్నారు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని,ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,కారొబార్లను అసిస్టెంట్ కార్యదర్శిగా గుర్తించాలని,గ్రామ పంచాయతీలో కార్మికులు అధిక సంఖ్యలో ఎస్సీ కులానికి మరియు బీసీ లు కార్మికులుగా పనిచేస్తున్నారని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కన్వీనర్ దుద్రపెల్లిరవీందర్,దేవన్న,లక్ష్మణ్,రాయనర్స్ పాల్గొన్నారు.


## నూకలమర్రి ఎన్కౌంటర్ లో మరణించిన అశోక్



**వేములవాడ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్ణపల్లి మండలం గర్జన పల్లి గ్రామంలో గత 24 సంత్సరాల క్రితం వేములవాడ పరిధిలోని నూకలమర్రి గ్రామంలో జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన జనశక్తి దళ కమండర్ ఈసంపల్లి అశోక్ అలియాస్ అశోక్ అమ్మను వారి స్వగృహం గర్జనపల్లి లో కలవడం జరిగింది. ఆ తల్లి మాటలు వింటే చాలా బాధగా అనిపించింది. నేను ఇప్పుడు చావుకు దగ్గర ఉన్నాను ఉండడానికి ఇల్లు కూడా సరిగా లేదని నన్ను చూసుకునేవారు ఎవ్వరు లేరని నా కొడుకు నూకల మర్రి ఎన్కౌంటర్ లో చనిపోయాడని కొడుకును తలుచుకుంటూ ఆ తల్లి బోరున విలపించింది. నా కొడుకు అణగారిన ప్రజల కోసం ఉద్యమం చేసి అమరుడయ్యాడని తెలిపింది.. నాకు వచ్చిన ఈ బాధ మరే తల్లిదండ్రులకు రావద్దని కోరుకుంటున్నానని తెలిపింది.. అనంతరం బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ. ఆ తల్లిని ప్రభుత్వం ఆదుకోవాలని అలాగే మేము కూడ అండగా ఉంటామని భోరోసానివ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో బిఎస్పీ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్, నీల్ ఇండియా న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పాల్గొన్నారు

## కవిత్వాలు రాస్తూ ఆదర్శంగా నిలుస్తున్న వికలాంగుడు ఓదెల నరేష్



**వేములవాడ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ ఈరోజు తోట రామ్ కుమార్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తన పేరు మీద కవిత్వం రాసి తన అభిమానాన్ని చాటుకున్నాడు వికలాంగుడు నరేష్ ఇలా 2011 నుండి అనేక రకాల కవిత్వాలు రాస్తూ ఎంతో ఆదర్శంగా నిలుస్తున్న వికలాంగుడు ఓదెల నరేష్ తల్లిదండ్రులు వృద్ధులు పనిచేయని స్థితిలో ఉన్నా కానీ తోట రాం కుమార్ మీద అభిమానంతో ఈరోజు అతన్ని కలవడం జరిగింది, వికలాంగుడు చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు తాను డిగ్రీ ఐటిఐ వరకు పూర్తి చేసుకున్న అని తోట రామ్ కుమార్ కు వివరించాడు.

## ఘనంగా ముగిసిన శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర మహోత్సవాలు



**వేములవాడ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**

అశాడ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలను ఆలయ కమిటీ సభ్యులు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చివరి రోజు సోమవారం మహంకాళీ అమ్మవారికి పుష్పాభిషేకం చేసి ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం అమ్మవారికి మంగళహారతి సమర్పించి జాతర మహోత్సవాలను ఘనంగా ముగింపజేశారు. బోనాల జాతరలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఉత్సవాలలో భాగంగా విజయవాడకు చెందిన ప్రభ బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన వైవిధ్యమైన వేషధారణలు,సాంస్కృతిక కార్యక్రమాలు పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా గొర్రె పొట్టేళ్ళు,తొట్టెండ్లు,పలహార బండ్లు,పోతరాజుల విన్యాసాలు,నృత్యాలతో డప్పు వాయిద్యాల మధ్య ఉజ్జయిని మహంకాళీ అమ్మవారు పట్టణ పురవిధుల గుండా ఊరేగింపుతో వెళ్లి భక్తులకు దర్శనమిచ్చారు. మూడు రోజుల పాటు కన్నుల పండువగా నిర్వహించిన అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలలో ప్రభుత్వ విప్,స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,బిజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏనుగు మనోహర్ రెడ్డి లతో పాటు స్థానిక కౌన్సిలర్లు,నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# ప్రజల మౌలిక సమస్యలు పరిష్కరించండి



**–బస్తీ బాటలో సిపిఎం డిమాండ్**

**జహీరాబాద్, జులై 29 ( మన వార్త ప్రతినిధి):** ప్రజల మౌలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జహీరాబాద్ ఏరియా కమిటి సభ్యులు ఎస్ మహిపాల్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలో బస్టీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో ప్రజల మౌలిక సమస్యలను ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవాలని, రోడ్లు పూర్తిగా దెబ్బతిని అధ్వాన్నంగా తయారయ్యాయని మహిపాల్ అన్నారు. పట్టణంలోని రహ్మత్ నగర్ కాలనీ, డబల్ బెడ్ రూమ్ కాలనీలో బస్తిబాట లో భాగంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ రహ్మత్ నగర్ లో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళలో మురికి నీరు నిలుస్తుందని, మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. అంగన్వాడీ, రేషన్ షాప్ సెంటర్స్ అవసరం ఉందని కోరుకుంటున్నారని అన్నారు. ఇలా మౌలిక సమస్యలతో, అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పిట్టించుకోవడం లేదని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు అధికారులు కాలనీల్లో పర్యటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సలీమొద్దిన్, నరేష్, ముత్తబీర్, రాజు, ఫహీ తదితరులున్నారు.

## మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



**వేములవాడ జూలై 29 ( మన వార్తా ప్రతినిధి)**
ఆషాఢ మాసం పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన బోనాల జాతర మహోత్సవాలలో సోమవారం ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహంకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించున్నారు. అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరి పైన ఉండాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం మహంకాళీ ఆలయ కమిటీ ఛైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ దంపతులు ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. బోనాల ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ తరుపున సహాయసహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## సింగరేణి భవన్ లో మొక్కను నాటిన సీఎండీ ఎన్. బలరామ్




**మంచిర్యాల్ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని కోరారు.

# చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ..



**జమ్మికుంట, జూలై 29( మన వార్త ప్రతినిధి):**
పార్లమెంట్ లో ఎస్సి వర్గీకరణ బిల్లు ను ప్రవేశపెట్టాలని మాదిగ హక్కుల దండోరా ఎం. హెచ్. డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మార్కెట్ ఆవరణలో మాదిగ హక్కుల దండోరా హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆగష్టు ఒకటి, రెండు తేదీలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పుడైనా ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి నాన్చుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేశ్వరపు సాల్మన్ మాదిగ, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, మాదిగ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు,

# ఈ చెట్టును తొలగించరూ?



**శంకరపట్నం,జూలై 29( మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ పరిధిలోని కావేరి సీడ్ ప్లాంట్ వద్ద ఓ ఎండిపోయిన చెట్టు ప్రమాదకరంగా ఉంది. రహదారి పక్కనే ఉన్న ఎండిపోయిన చెట్టు వల్ల ప్రమాదం పొంచి ఉందని వాహనదారులు పేర్కొన్నారు. ఈదురు గాలులు వీచినప్పుడు ఈ చెట్టు కొమ్మలు రోడ్డుపై విరిగిపడే అవకాశం ఉందని, అంతేకాకుండా ఈ చెట్టు కిందనే విద్యుత్ తీగలు కూడా ఆనుకొని ఉన్నాయని ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి వెంటనే చెట్టును తొలగించాలని గ్రామస్తులు వానదారులు కోరుతున్నారు.

## సింగరేణిలో సిఐటియు సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ప్రారంభం



**మంచిర్యాల్ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**
కంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బొగ్గు గనుల వేలం పాటలో వెంటనే ఉపసంహరించుకోవాలని సింగరేణిలోని నాలుగు బొగ్గు బ్లాకులు ఎలాంటి ఆంక్షలు లేకుండా సింగరేణికే కేటాయించాలని కోరుతూ జాతీయ సంఘం సిఐటి ఆధ్వర్యంలో బస్సు యాత్ర సోమవారం ప్రారంభమైంది. ఈ యాత్ర బెల్లంపల్లి ఏరియాలోని కొమరం భీమ్ జిల్లా ప్రారంభం కాగా ఈ యాత్రకు ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరై ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కావాలనే బొగ్గు పరిశ్రమలను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. మూడోసారి మోడీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్మిక పారిశ్రామికవ్యతిరేక విధానాలు ఇది సరికాదన్నారు. సింగరేణి అతి త్వరలోనే అతి త్వరలోనే దాదాపు 15 పైగా పాత గనులు మూతపరలు ఉన్నాయని తెలిపారు. సింగరేణి ఉద్యోగులు ప్రతి సంవత్సరం యాజమాన్యం నిర్దేశించిన వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను అధిగమిస్తూ వేల కోట్ల లాభాలు సాధించి పెడుతున్నారని చెప్పారు. ఉత్పత్తి సాధనలో ఒక్కో సందర్భంలో కార్మికులు బలిదానాలు అవుతున్నారని పేర్కొన్నారు. నిరంతరం నల్ల బంగారాన్ని వెలుగు తీయడంతో పాటు దేశ ప్రగతి దేంగా కార్మికులు ముందుకు వెళుతున్నారని చెప్పారు. ప్రధాని మోడీ తన మిత్రులైనటువంటి ఆదాని అంబానీల ఆస్తులు పెంచడానికి శక్తివంతన లేపు శ్రమించడం దేశ ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు.

# ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**–అంబెడ్కర్ విగ్రహానికి వినతి**

**హసన్ పర్తి జూలై 29(మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ) :** ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవీందర్ అన్నారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు ఆదివారం హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం సీతంపేట గ్రామంలో అంబెడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించి, నేరవేర్చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, జిల్లా మంత్రులు ధనసరి సీతక్క, కొండా సురేఖ, వివిధ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహకరించి సోనియమ్మ పుట్టినరోజు నాటికి పూర్తిస్థాయి అమలులోకి తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల గుర్తింపు కొరకు ప్రత్యేక కమిటీ వేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల ఫోరమ్ అధ్యక్షుడు చిలువేరు రమేష్, ఫోరమ్ నాయకులు గోదెర శ్యాం, బొక్క రవీందర్, బండారి చేరాలు, రాజిరెడ్డి, సత్యపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ మహాసభ గ్రేటర్ అధికార ప్రతినిధిగా



**–గోనెల రమేష్ నియామకం**

**హసన్ పర్తి జూలై 29 (మనవార్త ప్రతినిధి కోడెపాక శ్రీకాంత్ ):** గ్రేటర్ వరంగల్ రెండో డివిజన్ వంగపహాడ్ గ్రామానికి చెందిన గోనెల రమేష్ ను తెలంగాణ ముదిరాజ్ మహాసభ గ్రేటర్ వరంగల్ అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ మేరకు నియామక పత్రాన్ని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజినీకాంత్ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... ఎమ్మెల్సీ బండ ప్రకాష్ గారికి, బయ్య స్వామి గారికి కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ సంఘ బలోపేతానికి కృషి చేస్తా అని అన్నారు. రానున్న రోజుల్లో ముదిరాజ్ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాడుతానని తెలిపారు. ప్రభుత్వం నుంచి ముదిరాజులకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలు కోసం పోరాడుతామని అన్నారు.

## ప్రజాకవి సత్యంగౌడ్ కు జాతీయస్థాయి సేవ రత్న అవార్డ్



**జమ్మికుంట, జూలై 29( మన వార్త ప్రతినిధి):**
హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, సంపూర్ణ ఆధ్యాత్మిక బోధన గురువు, బ్రహ్మశ్రీ తత్వవేత్త నాగుల సత్యం గౌడ్ జాతీయస్థాయి సేవ రత్న అవార్డ్ అందుకున్నారు. జాతీయస్థాయి మెగా ఎంటర్ప్రైజెస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సామాజికవేత్త పి. శిరీష రెడ్డి, కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, యాక్టర్ అండ్ యాంకర్ భార్గవ్, డైరెక్టర్ టి రుద్ర శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు హెల్త్ అండ్ ఫిట్నెస్ మోటివేటర్ అనుప్రసాద్, సామాజికవేత్తలు వేణుగోపాల్, విజయభాస్కర్, ఉమెన్ రైట్స్ సోషల్ సర్వీస్ చైర్మన్ అరుణ, ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త అమృత్, జెమినీ సురేష్ ,శ్యాంసుందర్, వివిధ సంస్థల అధ్యక్షులు సత్యగౌడ్ సామాజిక సేవలు, వారి రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి వీరిని జాతీయస్థాయి సేవ రత్న అవార్డుకు ఎంపిక చేసి, ఈ యొక్క అవార్డును హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్లో ఆదివారం రోజున సత్యంగౌడ్ కు పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను అందజేసి, గురు కిరీటాన్ని గోల్డ్ మెడల్నును దరింపజేసి, సేవ రత్న అవార్డుతో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి శిరీష రెడ్డి, ముఖ్య అతిథులు ప్రముఖులు విద్యావేత్తలు, నాయకులు సత్యం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు శిరీష రెడ్డితో పాటు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ పలువురు ప్రముఖులు మాట్లాడుతూసత్యంగౌడ్ సామాజిక సేవలు, వారి సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోరుతూ వారి ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి విద్యార్థి ప్రయోజకుడిగా ఎదిగి, చదువుతో పాటు, సమాజ సేవలో భాగస్వాములై, మనం ఏర్పరచుకున్న మానవతా విలువలు పెంపొందించుకోవాలి అనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు.

# నేటి యువత మత్తు పదార్థాలకు అలవాటు కావద్దు



**– గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తుల అరెస్ట్**
**– 50 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాదీనం**
**మన వార్త హసన్ పర్తి ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్ ( జులై 29 )**

వరంగల్ నగర పోలీస్ కమిషనరేట్ పరిది కాకతీయ పోలీస్ స్టేషన్ పరిధి పెగడపల్లిలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు నేరస్తులను అరెస్టు చేసి వారి వద్ద 50 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నట్లు కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. ఇన్ స్పెక్టర్ సంజీవ్ కథనం ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే చెన్నారావుపేట మండలం ఖానాపూర్ గ్రామానికి చెందిన పుల్లూరి రాజేష్, రాగంపేటకు చెందిన పపావత్ అనిల్, ఎల్లాయిగూడెంకు చెందిన ఆలువాల విపిన్ కుమార్ లు ముగ్గురు ఔటర్ రింగ్ రోడ్డు పేగడపల్లి చెట్లపొదల్లో గంజాయి సేవిస్తున్నారు. ఈ క్రమంలోనే కాకతీయ యూనివర్సిటీ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్, పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పెగడపల్లి శివారు ముళ్ళ పొదల్లో అనుమానంగా కనిపించగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద 50 గ్రాముల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్ లను స్వాదీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ తెలిపారు. మాదక ద్రవ్యాల నిరోధక చట్టం అమలులో అన్ని ఒత్తిళ్లను అధిగమించి అత్యంత ప్రతిభ కనబరిచి గంజాయి సేవిస్తున్న వారిని పట్టుకోవడానికి కృషి చేసిన ఎస్సై రాజుకుమార్, కానిస్టేబుళు ఎండి. షబ్బీర్, శ్యామ్ రాజ్, రజిని కుమార్, సతీష్ కుమార్ లను కేయూ ఇన్ స్పెక్టర్ సంజీవ్ అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కు పాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని తెలిపారు. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన అన్నారు.

## సింగరేణిలో సీ అండ్ ఎండి బలరాం జన్మదిన వేడుకలు



**మంచిర్యాల్ జూలై 29 (మన వార్త ప్రతినిధి)**
సింగరేణి సీఎం బలరాం జన్మదిన వేడుకలు సోమవారం మందమరి ఏరియాలోని పలుగనులలో ఘనంగా నిర్వహించారు. కేకే 5 గని పై బలరాం జన్మదిన కేకులు ఉద్యోగులు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ నాయకులు మాట్లాడుతూ సింగరేణి సమస్త అభివృద్ధి కార్మిక సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న గొప్ప అధికారి సీఎన్ఏ బలరామని తెలిపారు. సంస్థలు ఆయన చేరిన నాటినుండి సంస్థను ప్రగతి పథంలో నడిపిస్తున్న అధికారి అని తెలిపారు. అంతేకాకుండా సింగరేణి ఆర్థిక ప్రతి కోసం ప్రత్యామ్నాయ పరిశ్రమల ఏర్పాటు పై కూడా దృష్టి సారించిన అధికారి కూడా బలరామేనని తెలిపారు. పక్క రాష్ట్రమైన ఒరిస్సాలో నైని బ్లాకు లో బొగ్గు ఉత్పత్తి కోసం ఆయన కృషి మరువలేనిది అని తెలిపారు. సింగరేణి పచ్చదనం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రణాళికలతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన అందరికీ ఆదర్శంగా నిలిచిన వ్యక్తి కూడా సీ అండ్ ఎండి అన్నారు. ఆయన స్ఫూర్తితో సింగరేణి ప్రాంతాలతో పాటు పరిసర ప్రాంతాలు పచ్చదనంతో విరసిల్లుతున్నాయని తెలిపారు. ఆయన పేరిట వనాల కూడా వెలసిన చరిత్ర సింగరేణికి దక్కిందన్నారు. గ్రీన్ చాలెంజ్ లో భాగంగా సింగరేణిలో కోట్లాది మొక్కలు నాటి సరికొత్త రికార్డు సృష్టించిన వ్యక్తి కూడా సీఎండేనని చెప్పారు. ఆయన నేతుత్వంలో సింగరేణి మరింత ప్రగతి పథంలో దూసుకుపోవడంతో పాటు కార్మికుల సంక్షేమం డోకా ఉ ండబోదని పేర్కొన్నారు.

## కారు ప్రమాదంలో ఇద్దరు మృతి



**జహీరాబాద్, జులై 29( మన వార్త ప్రతినిధి):**
జహీరాబాద్ నియోజక వర్గం న్యాల్కల్ మండలం హద్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కారును ఓ ట్రక్కు ఢీకొట్టిన సంఘటనలో ఇద్దరు మృతి చెందారు. కర్ణాటక రాష్ట్రం బీదర్ కు చెందిన మహిళ షాహిరా బేగం 45, కారు డ్రైవర్ ఎండి సిరాజుద్దీన్ మృతి చెందారు. కారులో ఉన్న షేక్ అమాన్ కు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్ వైపు నుండి బీదర్ వైపు వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న ట్రక్కు హుసెల్లి గ్రామ శివారులో ఢీ కొన్నది. ప్రమాదం జరిగినా వెంటనే స్థానికులు క్షతగాత్రులను వెంటనే బీదర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, షాహిరా బేగం, కారు డ్రైవర్ సిరాజుద్దీన్ అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు హద్నూర్ పోలీసులు పేర్కొన్నారు.

## నేడు పౌర హక్కుల దినోత్సవం




**శంకరపట్నం,జూలై 29(మన వార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామంలో నేడు పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జోగినిపల్లి అనుపమ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు,అంబేద్కర్ సంఘం నాయకులు పాల్గొని విజయవంతం చేయాలనికోరారు.

## ఇగ్లండ్ జట్టు హెడ్ కోచ్‌గా శ్రీలంక మాజీ కెప్టెన్..




ఇగ్లండ్ జట్టు హెడ్ కోచ్‌గా శ్రీలంక మాజీ కెప్టెన్, రాజస్థాన్ రాయల్స్ క్రికెట్ డైరెక్టర్ కుమార సంగార్కర బాధ్యతలు చేపట్టనున్నట్లు నివేదికలు వస్తున్నాయి.ఐపీఎల్ కారణంగా జోస్ బట్లర్‌తో అతనికున్న బలమైన సంబంధాల కారణంగా సంగక్కర పేరు తెరమీదకు వచ్చింది. ఇప్పటికే అతని పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. త్వరలోనే ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోరు అధికారిక ప్రకటన చేయనుందని సమాచారం.పేలవ ప్రదర్శన. 7వ స్థానంగతేడాది భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్ జట్టు పేలవ ప్రదర్శన చేసింది. జట్టునిండా మ్యాచ్ విన్నర్లు ఉన్నప్పటికీ, అందరూ సమిష్టిగా విఫలమయ్యారు. తొమ్మిదింటిలో కేవలం మూడింట విజయం సాధించారు. అందునా, ఆఫ్ఘనిస్తాన్ చేతిలో ఓటమి వారిని బాగా దెబ్బతీసింది. ఈ వైఫల్యాల నేపథ్యంలో ఇంగ్లండ్ బోర్డు ప్రక్షాళన మొదలు పెట్టింది. కెప్టెన్‌గా బట్లర్‌ను కొనసాగించడానికి మొగ్గు చూపుతున్నా.. హెచ్ కోచ్ మాథ్యూ పాట్స్‌ను తప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. త్వరలోనే అతని స్థానంలో కొత్త కోచ్‌ను ప్రకటించనుంది.రేసులో జోనాథన్ ట్రాట్ఇంగ్లండ్ జట్టు హెడ్ కోచ్ రేసులో సంగార్కర పాటు పలువురు మాజీల పేర్లు వినిపిస్తున్నాయి. ఇంగ్లండ్ మాజీ ఆటగాళ్లు ఆండ్రూ ఫ్లింటాఫ్, జోనాథన్ ట్రాట్, ఆసీస్ దిగ్గజం మైకేల్ హస్సీ రేసులో ఉన్నారు. ఫ్లింటాఫ్ ఇటీవలే నార్తర్న్ సూపర్‌చార్జర్స్ ఇన్ హండ్రెడ్‌తో తన తొలి కోచింగ్ పాత్రను పొందగా.., ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ అభివృద్ధికి ట్రాట్ ఘనత వహించాడు.సెప్టెంబరులో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య వైట్ బాల్ సిరీస్ జరగనుంది. అంతకుముందే %జుజదీ% కొత్త ప్రధాన కోచ్‌ని ప్రకటించవచ్చని సమాచారం.

## 'సబ్బని' ఇంటికి జనప్రవాహం



**- సమస్యలు పరిష్కరించాలని వెంకట్‌కు దరఖాస్తులు.**
**- సొంత నియోజకవర్గం హుజూరాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజల రాక.**

**జమ్మికుంట, జూలై 29( మన వార్త ప్రతినిధి):**
ఆయన ప్రజాప్రతినిధి కాదు. కానీ, ఆయన వచ్చారని తెలుసుకుని జనం తండోపతండాలుగా తరలివచ్చారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని సిర్సపల్లి గ్రామంలోని ఇంటికి ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలు వచ్చి తమ సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు. ఇంతకీ ఆయనెవరంటే..ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్. సోమవారం ఆయన తన ఊరు సిర్సపల్లికి వచ్చారనే సంగతి తెలుసుకుని జనం ప్రవాహంలా ఆయన ఇంటిబాట పట్టారు. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలతో పాటు గోదావరిఖని, మంచిర్యాల్, కరీంనగర్ నుంచి ప్రజలు వచ్చారు. తమ సమస్యలు చెప్పుకోవడానికి బారులు తీరారు.ప్రజల సమస్యలను తెలుసుకున్న వెంకట్ 'నేనున్నానని వారికి భరోసా' కల్పించి, తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా తన టీమ్ కు సబ్బని వెంకట్ సూచనలు చేశారు.

## అనుమతులు లేకుండా డీజేలు నడిపించవద్దు..



**-అత్యవసరమైతే ముందస్తు అనుమతి తప్పనిసరి,**
**-నిబంధనలు ఉల్లంగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు,**
**-డీజే నిర్వాహకులకు వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరిక,**

**వేములవాడ, జూలై 29 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రానున్న గణేష్ ఉత్సవాలతో పాటు ఇతర పండగల సందర్భంగా విచ్చలవిడిగా డీజేలు పెట్టి, ప్రజలకు ఇబ్బందులు కలిగించకూడదని డీజే నిర్వాహకులను వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అదేశాల మేరకు సోమవారం పట్టణానికి చెందిన డీజే నిర్వాహకులతో పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శబ్దకాలుష్య విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందని, విపరీతంగా ధ్వనులు చేసి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలనే ప్రభుత్వ సూచనలతో వేములవాడ పట్టణ పరిధిలో డీజే బాక్సుల వాడకంపై నిషేధం విధించడం జరుగుతుందని అన్నారు. ఎవరికైనా అత్యవసర సమయాల్లో డీజే లు తప్పనిసరిగా వాడాల్సిన పరిస్థితి ఉంటే అలాంటి వారు పోలీసు శాఖ వారి ముందస్తు అనుమతులు తీసుకొని, తక్కువ శబ్దం కలిగించే విధంగా బాక్స్ లు ఏర్పాటు చేసుకోవచ్చని సూచించారు. పోలీస్ శాఖ వారి ఆదేశాలను కాదని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా డీజేలను వాడితే అలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## స్వర్ణగీరీశునికి తిరువీధి ఉత్సవ సేవ...



**యాదాద్రి భువనగిరి, జులై (మన వార్త )**
యాదాద్రి తిరుమల స్వర్ణగిరి పుణ్యక్షేత్రంలో సోమవారం రోజు స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా ఉదయం 5.00గంటలకు సుప్రభాత సేవ , గో పృష్ఠ దర్శనం , 6.00 గంటలకు స్వామివారికి సువర్ణ బిందె తీర్థాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి సహస్రనామార్చన సేవ , సుదర్శన నరసింహ హావనం గావించారు. స్వామివారి నిత్య కళ్యాణం పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే శ్రీ వెంకటేశ్వర పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ మహోత్సవాన్ని వేదాది మంది భక్తుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4 వేల మందికి పైగా భక్తులు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించడం జరిగింది. సాయంత్రం 5.30 నిమిషాలకు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో ఊరేగిస్తూ భక్తులందరూ గోవింద నామాలను పటిస్తూ మేళ తాళాల మంగళ వాయిద్యాల నడుమ స్వర్ణగిరిశు నికి తిరువీధి ఉత్సవ సేవ మరియు సహస్ర దీపాలంకరణ నాదనీరాజన ఉత్సవాన్ని నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

## పారిస్ ఒలింపిక్స్‌లో మొదటి కాంస్య పతకం అందుకున్న భారత్...



పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు తొలి పతకాన్ని అందించింది షూటర్ మను భాకర్. ప్రస్తుతం ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తోంది. కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ సైతం ఆమెను అభినందించారు.అదే సమయంలో ఆమె శిక్షణ కోసం కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లుగా చెప్పుకొచ్చారు. మను భాకర్ కఠిన శ్రమకు తగిన ఫలితం దక్కిందన్నారు.ఆదివారం జరిగిన మహిళల ఎయిర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్‌లో 22 ఏళ్ల మను భాకర్ మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. ఒలింపిక్స్‌లో షూటింగ్‌లో పతకం సాధించిన తొలి భారతీయ మహిళగా రికార్డు సృష్టించింది. ఆమె విజయం అనంతరం కేంద్ర క్రీడా మంత్రి మాండవ్య ఏఎన్ఐతో మాట్లాడారు. పారిస్ ఒలింపిక్స్‌లో మొదటి కాంస్య పతకాన్ని గెలుచుకోవడం ద్వారా మను భాకర్ భారతదేశం గర్వపడేలా చేసిందన్నారు.'ఖేలో ఇండియా'లో మనూ భాకర్ భాగమైందని, ఆమె శిక్షణ కోసం 2 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ట్రైయినింగ్ కోసం ఆమెను జర్మనీ, స్విట్జర్లాండ్‌కు పంపించినట్లు తెలిపారు. ఆమె కోరుకున్న కోచ్‌ను నియమించినట్లు తెలిపారు. శిక్షణకు కావాల్సిన ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు.మన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా శిక్షణ ఇప్పిస్తున్నామని కేంద్ర మంతి అన్నారు. ప్యారిస్ ఒలింపిక్స్‌లో మన వాళు సత్తా చాటుతారని నమ్మకం ఉందన్నారు. ఒలింపిక్స్‌లో పాల్గొన్న అథ్లెట్లకు మన్సుఖ్ మాండవీయ ఆల్ ది బెస్టు చెప్పారు.